సూర్య 18వ వసంతంలోకి...
ఆదిలాబాద్ సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
గురువారం 10 ఏప్రిల్ 2025 పేజీలు 05
★మంచిర్యాల ★ నిర్మల్ ★కొమురం భీం ఆసిఫాబాద్




### బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా

# నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బాలశక్తి కార్యక్రమం అమలు తీరుపై విద్య, వైద్య, సంక్షేమ శాఖల అధికారులతో ఆమె జూమ్ కాల్ మాధ్యమం



ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలశక్తి కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులందరికీ దశలవారీగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ సమగ్ర ఆరోగ్య కార్డులను తయారు చేయాలని సూచించారు. వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య స్థితిగతుల వివరాలు, అవసరమైన ప్రత్యేక పోషక ఆహారం, మందులను వారి పోషకులకు అందజేయాలని ఆదేశించారు. విద్య, వైద్యం, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా క్విజ్ పోటీలను నిర్వహించాలన్నారు. వేసవి సెలవులలో విద్యార్థులకు జీవితంలో ఉపయోగపడే పలు కోర్సులను నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని, ప్రత్యేక వేసవి శిబిరాలను నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, విద్యశాఖ అధికారులు సలోమి కరుణ, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

### పోషణ్ పక్షం గోడ ప్రతులను

## ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ ఏప్రిల్ 9,సూర్య మేజర్ న్యూస్**

పోషణ్ అభియాన్ పోషణ పక్షం 2025లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పోషణ పక్షం ఏప్రిల్ 8 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు నిర్వహించడం




జరుగుతుందని 15 రోజుల పాటు నిర్వహించే క్రమంలో షెడ్యూల్ ప్రకారం రోజువారీగా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోషణ పక్షం 2025 పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంపూర్ణ పోషకాహారం అందించే దిశగా పోషణ పక్షం 2025 పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏప్రిల్ 08 నుంచి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని అన్నారు. ( మిగితా...2లో )

### విద్యార్థులకు నాణ్యమైన

# ఏకరూప దుస్తులు

## అందించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు జూన్ మాసం మొదటి వారంలోగా పాఠశాలలకు కేటాయించిన మేరకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, విద్యాశాఖ సమన్వయకర్త చౌదరి లతో కలిసి మండల విద్యాధికారులు, ఎ.పి.ఎం.లు, జిల్లా సమాఖ్య, మెప్మా సభ్యులతో ఏకరూప దుస్తుల తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల, ప్రహరీగోడ ఇతర మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని, మే నెల 20వ తేదీ లోగా దుస్తులు సిద్ధం చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.
(మిగితా..2లో)

### ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**


జిల్లాలో ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో అదనపు ఎస్.పి. ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ రాజస్థాన్ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి పరీక్షల నిర్వహణపై జిల్లా విద్య, వైద్య-ఆరోగ్య, రవాణా, ఆర్.టి.సి., విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, తపాలా శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రకటించిన కార్యచరణ ప్రకారం ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు జిల్లాలో జరగనున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ప్రతి రోజు 2 పేపర్లు ఉంటాయని, 10వ తరగతి పరీక్షల కొరకు ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కాగజ్ నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షల కొరకు ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాగజ్ నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.
( మిగితా..2లో )

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

**-ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా**

**రెబ్బెన,సూర్య మేజర్ న్యూస్ :**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు.బుధవారం రెబ్బెన మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల(బాలురు)గోలేటి,ఆశ్రమ పాఠశాల (బాలురు) ఆసిఫాబాద్ ప్రాజెక్ట్ అధికారి కుష్బు గుప్తా ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని అన్నారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండేలా చూడాలని సూచించారు.ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆశ్రమ పాఠశాల (బాలురు) గోలేటిలో ఆర్ ప్లాంట్ పనిచేయందున పిల్లలు బోర్వెల్ నీళ్లు తాగడం పై ఆరా తీశారు అలాగే మెనూ సక్రమంగా పాటించకపోవడంపై ఆగ్రహించారు గత మంగళవారం రోజున బ్రేక్ ఫాస్ట్ స్నాక్, నిన్న మజ్జిగ అందించకపోవడం శానిటేషన్ సక్రమంగా లేనందున ప్రధానోపాధ్యాయుడు రవీందర్ వార్డెన్ మోహన్ దాస్ సోకాజు నోటీసు జారీ చేశారు, ఆశ్రమ పాఠశాల



(బాలురు) ఆసిఫాబాద్ లో ఈరోజు మెనూ ప్రకారం వెజ్ బిర్యానీ పెట్టాల్సింది ఉన్న పెట్టనందున, రెండు నెలల నుండి ఆర్ ప్లాంట్ పని చేయకపోవడం తమ దృష్టికి తీసుకురాకపోవడంపై , ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజర్ అయినందున ఆర్ రాజేశ్వర్ ఎస్సే హిందీ సో కాజు నోటీసు జారీ చేశారు, అలాగే ఈరోజు వార్డెన్ డిప్యూటీ వార్డెన్ స్టాఫ్ సమయానికి అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహించారు. కార్యక్రమాలలో పాఠశాలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత

# కొరకు కట్టుదిట్టమైన చర్యలు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ,ఏప్రిల్ 09,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రంలోని ఈ. వి. ఎం. గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత కొరకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం నెల వారి తనిఖీలు భాగంగా జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోదాము, రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా



ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి సి.సి.కెమెరాల ద్వారా 24 గంటలపాటు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. బందోబస్తు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సునీల్, నాయక్ తహసిల్దార్ శ్యామ్ లాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**మొదటి పేజీ తరువాయి..**

పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, ఫర్నిచర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు,ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలనితెలిపారు. ఆర్.టి.సి.శాఖ అధికారులు విద్యార్థులకు సమయానుకూలంగా బస్సులు నడిపించాలని, గ్రామీణ నీటి సరఫరా అధికారులు పరీక్ష కేంద్రాలలో త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మున్సిపల్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పరీక్ష పేపర్లు పూర్తి బందోబస్తు మధ్య తరలించాలని, జవాబు పత్రాలను తపాలా శాఖ అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని, ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరీక్షల కమిషనర్ ఉదయ్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, రవాణా శాఖ అధికారి రామచందర్, విద్యుత్ శాఖ అధికారి శేషరావు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

విద్యార్థినీ, విద్యార్థులకు సంబంధించి దుస్తుల తయారీ కొరకు కొలతలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళలు



ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ కొరకు మహిళా స్వయం సహాయక సంఘాలకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగా వచ్చే విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థులకు ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని, కొన్ని ప్రాంతాలలో కుట్టు మిషన్లను కూడా అందించడం జరిగిందని, ఈ మేరకు సంఘాల సభ్యులు దుస్తుల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఒక జత దుస్తులకు 75 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మందమర్రి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద పెట్రోల్ బంక్ ఏర్పాటు కొరకు అవకాశం కల్పించడం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతం అయినందున ఆసక్తి గల షెడ్యూల్డ్ తెగలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పనులు పూర్తి అయి ఎం.బి. రికార్డులు సమర్పించిన వాటికి బిల్లులు చెల్లించడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న ప్రాంతాలలో పనులను త్వరగా పూర్తి చేసి రికార్డులు సమర్పించాలని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు హైదరాబాద్లో అందించిన శిక్షణకు సంబంధించిన ధృవపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిర్యాణి లో చలివేంద్రం ప్రారంభం


**తిర్యాని సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల కేంద్రంలో రాంజీ గోండ్ ఫోటో స్టూడియో నిర్వాహకుడు ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు కొట్నాక గణపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రం ను బుధవారం రోజున తహసిల్దార్ సూర్య ప్రకాష్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్టిలో పెట్టుకొని ఇలాంటి మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో మరెన్నో సేవలు చేయాలని ఆదివాసీ సేన సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ వంశీకృష్ణ, ,,ఆదివాసీ సేన మండల అధ్యక్షులు మడావి వెంకట్ రావ్,విద్యార్థి సంఘం మండల నాయకుడు మార్సుకోలా. అశోక్ గెడం. రవి మాడవి. చిరంజీవి తదితరులున్నారు.



## ఘనంగా టైగర్ నరేంద్ర వర్ధంతి

**కాగజ్ నగర్, సూర్య మేజర్ న్యూస్**




హైదరాబాద్ నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ రోజు బుధవారం ఉదయం కార్మిక నాయకులు టైగర్ ఆలె నరేంద్ర వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిర్పూర్ నియోజకవర్గ. శాసనసభ్యులు, భాజపా నాయకులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిఐటియు నుండి ఏఐటియుసీ యూనియన్ లో చేరిన నర్సరీ కాంట్రాక్ట్ కార్మికుల

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 09, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున శ్రీరాంపూర్ నర్సరీలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, బ్రాంచ్ అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్ హాజరై నర్సరీ కార్మికులను సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించకపోవడంతో నర్సరీ కాంట్రాక్టు కార్మికులు శ్రమ దోపిడీకి గురయ్యారన్నారు నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులను సింగరేణి కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని ఎన్నో ఏళ్ల నుండి పోరాటాలు చేసిన గతంలో ఉన్న గుర్తింపు సంఘం గాని రాష్ట్ర



ప్రభుత్వం గానీ నర్సరీ కాంట్రాక్టు కార్మికులను పట్టించుకోలేదని సింగరేణిలో ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలిచిన వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి నర్సరీ కాంట్రాక్టు కార్మికులను సింగరేణి కాంట్రాక్టు కార్మికులు గా గుర్తించాలని సీఎం పిఎఫ్ మరియు వైద్య సౌకర్యం అందించాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య చొరవ వలన యాజమాన్యం నర్సరీ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి సీఎం పిఎఫ్ అమలు చేయుటకు అంగీకరించిందన్నారు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కాంట్రాక్టు కార్మికులకు సాధించిన హక్కులను పోరాటాలకు ఆకర్షితులై సిఐటియు యూనియన్ నుండి ఏఐటియుసి యూనియన్ లోకి 15 మంది నర్సరీ కార్మికులు చేరారు. భవిష్యత్తులో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రాచర్ల చంద్రమోహన్, ఖాతరాజు ప్రభాకర్, కార్యదర్శి బూర వీరేశం, సహాయ కార్యదర్శి సురేంద్ర చారి, నర్సరీ అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి లక్ష్మి, నాయకురాలు సరోజన, లక్ష్మి, సునీత, స్వరూప, గూడ రాజవ్వ, భాగ్యలక్ష్మి, గంగ, రజిత తదితరులు పాల్గొన్నారు.

### పోషణ్ పక్షం గోడ ప్రతులను

## ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షిషా

**మొదటి పేజీ తరువాయి..**

పోషణ్ సాంకేతికత సంప్రదాయాల సమ్మేళనంతో పిల్లలు మహిళలకు ఆరోగ్యకరమైన, పోషకాహారాన్ని అందించే లక్ష్యంతో పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకుండా చేసి, సరైన పోషణతో ఆరోగ్య తెలంగాణ గా తీర్చిదిద్దేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు అంగన్ వాడి, సూపర్ వైజర్లు ప్రతి ఇంటింటికి తిరిగి సామ్-మామ్ పిల్లలను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందేలా చూడడంతో పాటు తల్లిపాల, న్యూట్రిషన్ ఫుడ్ అవగాహన కల్పించాలన్నారు జిల్లాను అనీమియా ముక్తగా తీర్చిదిద్దేలా ప్రతి జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలో అనిమియా పరీక్షలు నిర్వహించాలన్నారు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించేలా యోగా, వ్యాయామం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు అనంతరం పోషణ్ పక్షం గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మిల్కా, సంబంధిత అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పై ఎస్సైగా బాధ్యతలు

**జైపూర్ ఏప్రిల్ 09 ,సూర్య మేజర్ న్యూస్ :**

జైపూర్ పోలీస్ స్టేషన్ నూతన రెండవ ఎస్సైగా రామలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకే పోస్ట్ ఖాళీగా ఉండడంతో రెండవ ఎస్ఐగా ఎస్ ఐ నాగరాజును స్థానిక పిఎస్ కు ఉన్నతాధికారు జోడించారు.దీనితో ఈ పోస్ట్ కు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న రామలక్ష్మి పదోన్నతి పై జైపూర్ పిఎస్ కి బదిలీ అయ్యారు.నూతన బాధ్యతలు చేపట్టిన రెండవ ఎస్సై రామలక్ష్మి కి ఏసీపి వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపి,పదోన్నతులతో బాధ్యతలు మరింత పెరుగుతాయని సూచించి,విధి నిర్వహణలో రాజీ పడకుండా పని చేయాలన్నారు.ఫిర్యాదిదారుల సమస్యలను మర్యాదపూర్వకం గా తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అదే క్రమంలో నూతన రెండవ ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన రామలక్ష్మి కి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రామలక్ష్మి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. మండల పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై పోలీస్ వారి ప్రత్యేక నిఘా ఉంటుందని పేర్కొన్నారు.




## చిన్నారులకు చిల్డ్రన్ పార్కు ఏర్పాటు చేయండి

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 09, సూర్య మేజర్ న్యూస్.**

చిన్నారుల జీవితంలో ఆట పాటలనేవి భాగం కావాలని, అందుకు ప్రభుత్వ అధికారులు చిన్నారుల సంక్షేమం కోసం ఠాగూర్ స్టేడియంలో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చెయ్యాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల ఠాగూర్ స్టేడియంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం చిన్నారుల నుంచి




మొదలు వృద్ధుల వరకు వ్యాయామం చేస్తుంటారు. రామకృష్ణాపూర్ పట్టణంలో ఓపెన్ ఏరియాలలో ప్రజల సౌకర్యార్థం ఓపెన్ జిమ్ లు అలాగే చిన్నపిల్లల కోసం చిల్డ్రన్ పార్కులో ఏర్పాటు చేయడం జరిగింది, కానీ ఠాగూర్ స్టేడియంలో ఓపెన్ జిమ్ మాత్రమే ఏర్పాటు చేసీ చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయకపోవడంతో పెద్దలతో పాటు మైదానం కు వచ్చిన చిన్నారులకు చిల్డ్రన్ పార్కు లేక ఓపెన్ జిమ్ తో ఆడుకుంటూ కింద పడుతూ దెబ్బలు తగిలించుకుంటూ ప్రమాదాలకు గురవుతున్నారు. రానున్న వేసవి సెలవుల నేపద్యంలో క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు చొరవ తీసుకుని ఠాగూర్ స్టేడియంలో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయవలసిందిగా చిన్నారుల తల్లి దండ్రులు కోరుతున్నారు.



## కృష్ణ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 09, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాకాలనీ లో బుధవారం నాసర్ కిరాణం షాపు ముందు కాలని వాసుల



సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి సీసీ కెమెరాలను శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, ఎస్ఐ సంతోష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎం.డి నాసర్ నాల్గవ వార్డు అధ్యక్షులు ఉప్పుల రమేష్, అడేపు సారయ్య, ప్రవీన్ , గురుమూర్తి పాల్గొన్నారు.

# జవాబుపత్రాల మూల్యాంకనం పారదర్శకంగా చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
10వ తరగతి పరీక్షల సంబంధిత జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల కార్మల్ కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్షా కేంద్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి మూల్యాంకనం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించాలని, ఎలాంటి పక్షపాతం చూపకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో 10వ తరగతి పునాది వంటిదని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని



మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్.డి.ఓ. శ్రీనివాసవుతో కలిసి 163జి జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఝరి గ్రామంలో

# కలెక్టర్ విస్తృత పర్యటన

**- సన్న బియ్యం పథకం పేదలు ఏంటి భాగ్యం- ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం - వాటర్ షెడ్ యాత్రను ప్రారంభించారు - చెక్ డాం నిర్మాణానికి భూమి పూజ**

**తలమడుగు మార్చి 9 సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో







ఉంచుకొని ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై జిల్లా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ రాజర్షి ష అన్నారు. తలమడుగు మండలంలోని ఝరి గ్రామంలో బుధవారం రోజు పర్యటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచడానికి పలు పథకాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకం జిల్లా వ్యాప్తంగా 70% సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. స్థానిక గ్రామంలోని ఓ ఇంటిలో ఉపేందర్ యాదవ్ కౌసల్యాబాయ్ కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ సన్న బియ్యంతో చేసిన భోజనం చేస్తూ సన్న బియ్యం అన్నం రుచికరంగా ఉందని ప్రజలందరికి ఉపయోగపడుతుందని అన్నారు. సన్న బియ్యం పథకంతో మా కుటుంబం సంతోషంగా ఉందని అన్నం రుచికరంగా వస్తుందని దుకాణాలలో సన్నబియ్యం కొనుక్కొని తినే వాళ్ళమని కానీ ఇప్పటి నుంచి ప్రభుత్వం ఇచ్చే ఈ సన్నబియ్యాన్ని ఉచితంగానే అందించి ఆర్థికంగా ఇటు అభివృద్ధి పదంగా మమ్మల్ని ఎంతగానో ఈ సన్నబియ్యం పథకం నడిపిస్తుందని ప్రజలందరికీ ఈ బియ్యం ఎంతగానో నచ్చుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం అదే గ్రామంలో ప్రధానమంత్రి కృషి యోజన పథకంలో భాగంగా వాటర్ షెడ్ యాత్ర వాహనాన్ని కలెక్టర్ ప్రారంభించి ఆ గ్రామంలోని అతి పురాతనమైన శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి జిల్లా ప్రజలందరూ బాగుండాలని కోరుకోవడం జరిగింది. వాటర్ షెడ్ యాత్ర జిల్లా కలెక్టర్ గ్రీన్ ఫ్లాగ్ తో ప్రారంభోత్సవం దాంతో పాటు చెక్ డాం కొరకు భూమి పూజ చేసి ఇందిరమ్మ పథకం కింద ఉపాధి పొందుతున్న వాటిని పరిశీలించడం జరిగింది. అధికారులు పనులను వేగవంతం చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా సహాయపడుతూ అధికారుల అందరికీ ప్రజలందరూ కూడా సహకరిస్తూ ఉండాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ శ్యామలాదేవి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్ సివిల్ సప్లై మేనేజర్ సుధా తహసిల్దార్ రాజమోహన్ డిఆర్డిఓ రవీందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### మిస్ వరల్డ్ పోటీలు

# రద్దు చేయాలి

**నస్పూర్, ఏప్రిల్ 9, సూర్య మేజర్ న్యూస్:**
ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) మహిళ ల అందాల పోటీలను వ్యతిరేకిస్తూ, హైదరాబాదులో మే 7 నుంచి 31 వరకు జరగనున్నటువంటి కార్యక్రమము ను రద్దు చేయాలని, బుధవారం నస్పూర్ సి ఈ ఆర్ క్లబ్లో నిరసన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి ), మంచిర్యాల జిల్లా కన్వీనర్, ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి మేకల పోచమల్లు మాటడుతూ, తెలంగాణ ప్రభుత్వం హైద్రాబాద్ లో మే నెలలో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి (మిస్ వరల్డ్ ),పోటీలను రద్దుచేయాలన్నారు. తెలంగాణ చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమల, రంగవల్లి, స్వర్ణక్క, బెల్లి లలిత లాంటి వీరనారి మణులకు పుట్టినిలు అని, ఎంతో పోరాట చరిత గల, తెలంగాణలో, ఈ అందాల పోటీలను,మహిళ లోకం అడ్డుకోవాలని అన్నారు. కార్పొరేట్ సంస్థల నుండి పెట్టుబడులకోసం తెలంగాణ ప్రభ్యత్వం, ఆడవాళ్ళఅందాలను ఎర గా వేయడం శోచనీయంఅన్నారు. ప్రభుత్వం సైతం మహిళల అందాల పై వ్యాపార ధోరణి అవలంభించడం సిగ్గుచేటు అని,చాకలి ఐలమ్మ పేరు యూనివర్సిటీకి, మహాలక్ష్మి లాంటి పథకం,




మహిళలకు ప్రవేశపెట్టిన ప్రభుత్వం అందాల పోటీలకు అథిత్యం ఇవ్వడం, మహిళల ఆత్మగౌలరవన్నీ కించపరచడమే అని అన్నారు. కనుక అందరూ కలిసి ప్రపంచఅందాల పోటీలను రద్దుచేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి నాయకులు లావణ్య, బిజూన్ రాజేశ్వరి, త్రివిధ, మౌనిక, మౌనిక, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

---

### రాంజీ గోండు ఆసాయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఆదివాసి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కోట్నక ప్రవీణ్**

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**
రాంజీ గోండ్ ఆసియా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆసిఫాబాద్ జిల్లా ఆదివాసి ఉద్యోగ అధ్యక్షులు కోట్నక ప్రవీణ్



అన్నారు. రాంజీ గోండ్165 వర్ధంతిని పురస్కరించుకొని రాంజీ గోండ్ చౌక్ లో ఆయన జెండాను ఆవిష్కరించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసులలో కూడా ఎంతోమంది ఉద్యమకారులు ఉన్నారని అందులో రాంజీ గోండ్ ప్రత్యేకంఅని పేర్కొన్నారు. బ్రిటిష్ వారికి కంటిమీద కులుకు లేకుండా చేసిన ఆదివాసి గొప్ప వీరుడురాంజీ గోండ్ అన్నారు. సైనిక దళాలను పోగుచేసుకొని అటు బ్రిటిష్ వారిపై ఇటు నిజం రాజు పై విరుచుకోబడి ప్రజలకు స్వతంత్రం అందించారని తెలిపారు. సరిగ్గా ఏప్రిల్ 9, 1860 లోఇప్పుడున్న నిర్మల్ జిల్లాలోని 1000 ఊడల మర్రి వద్ద అతని ఉరి తీయబడ్డాడని తెలిపారు. సుమారు 1000 ఆదివాసి పోరాట యోధులను ఉరితీసారని గుర్తు చేశారు. ఇప్పుడున్న ఆదివాసి యువకులు ఆదివాసి సమాజం వారి ఆసాయా సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అత్రం చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రుక్మిణి, ఆదివాసి ఉద్యోగ సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గేడం జనార్ధన్, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వేడ్మ భగవంతురావు, తుడుం దెబ్బ ప్రధాన కార్యదర్శి గేడం సుభాష్ ఆదివాసి విద్య సంఘం నాయకులు మర్సుకోల అశోక్ గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ,పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి - సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**
కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ ఖాళీ గ్యాస్ లతో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై పెనుభారం మోపిందని అన్నారు. ఇప్పుడు పెరిగిన గ్యాస్ ధరల ఫలితం గా ఒక తెలంగాణ రాష్ట్రం పై 400 కోట్ల భారం పడుతుందనీ అన్నారు. ఒకవైపు అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గుతుంటే కూడా ఈ దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం దారుణమని అన్నారు. 2014తో పోలిస్తే ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో బ్యారల్ ముడి చమురు ధర చాలా తగ్గిందని అన్నారు. మోడీ ప్రభుత్వ నాటకాలను ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల కార్తీక్, కోరెంగా మాలశ్రీ, గేడం టికానంద్, నాయకులు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్ సి) అవసరమైన సౌకర్యాలను కల్పించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఏప్రిల్ 9, సూర్య మేజర్ న్యూస్.**

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్ సి) అవసరమైన సౌకర్యాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పీహెచ్ సి లలో వసతులు, మరమ్మత్తులు, ఇతర సామాగ్రికి సంబంధించిన వివరాలను





వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పి ఎచ్ సి లో పరిశుభ్రత ఉండాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న సదుపాయాలను సమీక్షించి, అవసరమైన మరమ్మతులు చేయాలని ఆయా శాఖాధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు, ప్రసూతి సంభందిత సౌకర్యాలు అందుబాటులో ఉంచేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లైటింగ్, త్రాగునీరు, పెయింటింగ్, ఫ్యాన్లు, వర్షాకాలంలో రూఫ్ లీకేజీ, మరమ్మత్తులు, మరుగుదొడ్లు, తదితర అవసరమగు సదుపాయాల వివరాలను లిఖితపూర్వకంగా అందజేయాలన్నారు. వైద్య చికిత్సల సమయంలో రోగులను అసౌకర్యానికి గురికాకుండా తక్షణం అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పిహెచ్ సి ల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు విశ్రాంత ఉద్యోగులు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో రాజేందర్, ఈఈ పీఆర్ శంకరయ్య, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, వైద్య శాఖ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘ ప్రతినిధులు ఎం.సి లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

---

### మెడికల్ అటెండెన్స్ రూల్స్ ప్రకారం

## లివర్ సిర్రోసిస్ వ్యాధిని ఆమోదించాలి

### - స్టాండర్డ్ డైజేషన్ కమిటీలో వెల్లడించిన యాదగిరి సత్తయ్య

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 09, సూర్య మేజర్ న్యూస్:**

భారతీయ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, జాతీయ సేఫ్టీ కమిటీ సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి సూచనల మేరకు తేది 09 డిసెంబర్ 2024 రాయ్ పూర్(ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం)లో జరిగిన నేషనల్ కోల్ వేజ్ 11అగ్రిమెంట్ 4వ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో బిఎంఎస్ తరపున కమిటీ సభ్యులు యాదగిరి సత్తయ్య, సుధీర్ గురుడే, మజ్రుల్ హక్ అన్సారి, సుదీర్ఘంగా చర్చించి కోల్ ఇండియా యాజమాన్యాన్ని ఒప్పించి,మెప్పించి,మెడికల్ అటెండెన్స్




రూల్స్ ప్రకారము దీర్ఘకాలికమైన వ్యాధులను గుర్తించిన విధంగా లివర్ సిరోసిస్ వ్యాధిని కూడ లిస్టులో చేర్చాలని చేసిన డిమాండ్ మేరకు ఆమోదించినారు. సంస్థ మెడికల్ బోర్డు ద్వార మెరుగైన వైద్యం కొరకు హయ్యర్ సెంటర్ కార్పొరేట్ హాస్పిటల్ చికిత్సకు పంపించుటకు ఇదివరకు ఉన్న దీర్ఘకాలికమైన జబ్బులు. గుండె జబ్బ,టీబీ,క్యాన్సర్,లెప్రసి,పక్షవాతం, మూత్రపిండ వ్యాధులు, హెచ్.ఐ.వి,మెదడు వ్యాధి, లివర్ సిర్రోసిస్ మొదలగు దీర్ఘకాలికమైన వ్యాధులకు మెడికల్ బోర్డు నిర్ధారణ చేసే వరకు ప్రత్యేక సెలవు మంజూరు చేయబడిన 50 శాతం (మూల వేతనం వేరియబుల్ డియర్ నెస్ అలవెన్సం స్పెషల్ డియర్ నెస్ అలవెన్స్) ఏ విధంగా చెల్లిస్తున్నారో లివర్ సిర్రోసిస్ జబ్బుకు కూడ ప్రత్యేక సెలవుతో కూడిన వేతనం చెల్లిస్తారని తెలిపినారు. బిఎంఎస్ చేసిన డిమాండ్ మేరకు ఆదేశాలు జారీ చేసిన కోల్ ఇండియా యాజమాన్యం, బొగ్గు గని కార్మికులకు మెరుగైన సేవలు అందించుటకు బిఎంఎస్ కృషి ఫలితంగా కార్మికుల పక్షాన సాధించామని తెలిపినారు.


---

### ఆర్.ఎస్.పి సమక్షంలో

## కాంగ్రెస్ నుండీ బిఆర్ఎస్‌లోకి చేరికలు

**కాగజ్ నగర్,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి. మండలం డోర్పెల్లి గ్రామ



పంచాయితీ కి చెందిన కాంగ్రెస్ నాయకులు దుర్గం మధుకర్ నేడు బుధవారం బిఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు,ఈ కార్యక్రమంలో సిర్పూర్ మండల కన్వీనర్ అస్లాం బిన్ అబ్దుల్లా, నాయకులు పనసా లక్ష్మణ్, ఎల్ములే నందాజి, దుర్గం భారత్, దుర్గం వికాస్ రాజ్, షోఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాస్ పై అధికారుల ప్రకటన

### - ముగుస్తున్న గడువు, పెరుగుతున్న దరఖాస్తుల సంఖ్య

**జైపూర్ ఏప్రిల్ 9,సూర్య మేజర్ న్యూస్**

రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల చివరి తేదీ ఈ నెల 14 వరకు ముగుస్తుందని మండల పరిషత్ అధికారులు ప్రకటించారు. దరఖాస్తు సమయం ముగుస్తున్న కొలది, దరఖాస్తుల సంఖ్య పెరుగుతున్నట్లు బుధవారం ఎంపీడీవో సత్యనారాయణ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించుటకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన యువతకు రాయితీ రుణాలు మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించే ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుండగా దరఖాస్తు గడువు దగ్గర పడుతున్నట్లుగా గమనించి, లబ్ధిదారులు ఇప్పటివరకు దరఖాస్తు చేయకపోతే త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు.

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి తమ బాధలు చెప్పుకున్న కౌటాల మండల బిఆర్ఎస్ నేతలు

**కౌటాల ,సూర్య మేజర్ న్యూస్**

బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని కలిసిన కౌటాల బి ఆర్ ఎస్ నాయకులు చునార్ కార్ దిలీ బుధవారం సిర్పూర్ టీ, నియోజకవర్గం కౌటాల మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ యొక్క పర్యటనలో భాగంగా ఈరోజు పార్టీ గ్రామంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసిన కౌటాల మండల యూత్ ఉపాధ్యక్షులు చునార్ కార్ దిలీప్ మండలంలోని వీరవెల్లి గ్రామానికి సంబంధించిన పలు సమస్యలు వారి దృష్టికి తీసుకు వెళ్ళారు. వెంటనే స్పందించి ఆర్ ఎస్ పి పలు సమస్యలను పరిష్కరించడంలో నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

---

### క్యాతనపల్లి మున్సిపాలిటీలో

## జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 9, సూర్య మేజర్ న్యూస్.**

5 వ వార్డు అమరవాదిలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్



కార్యక్రమము ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కార్యక్రమ సమన్వయకర్త అంజన్ కుమార్ ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ 1924 లో ఎఐసిసి కాంగ్రెస్కు అధ్యక్షత వహించిన బెల్గాం సమావేశనికి నేటికీ 100 సంవత్సరాల పూర్తి అయినా సందర్భన్ని గుర్తు చేసుకుంటూ, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క విలువలను ప్రతి ఒక్కరికి, ప్రజలందరికీ తెలియజేయడానికి కాంగ్రెస్ పార్టీ అధిస్థానం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రతి ఒక్కరూ బాపు అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాంగ యొక్క ఔనత్యాన్ని,ఆవశ్యకతను తెలుసుకోవాలని రాజ్యాంగ యొక్క అభివృద్ధి ఫలలను బడుగు బలహీన వర్గాలకు అందజేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వము ఎల్లప్పుడూ సంక్షేమ పథకాలను, ఎన్నికల హామీలను నెరవేర్చటం రాజ్యాంగంలో భాగమేనని వివరించారు. అనంతరం ర్యాలీలో పాల్గొని జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్,మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కళ, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య,అబ్దుల్ అజీజ్,మహంకాళి శ్రీనివాస్, పలిగిరి కనకరాజు, అమరావది నాయకులు బత్తుల వేణు, శాంతానందం,మాస్కం సంపత్,దంకా రమేష్, రొడ్డ రమేష్, రాపాక రాజు,వనం యాదగిరి,కుర్మ సురేందర్,ప్రేమ్ సాగర్, పుల్లూరి కళ్యాణ్,




కట్ల రమేష్, భైర మల్లేష్, ఎల్పుల సత్యం, పొలం సత్యం, కొక్కుల సతీష్,గోపు రాజం, మేకల శ్రీను, సంఘ రవి, సంఘ తిరుపతి, బింగి శివ కిరణ్,మెట్ట సుధాకర్, గొపతి బానేష్, రాజయ్య, కూనరాపు శివ, యాకుబ్ అలీ, బోనగిరి రవి, రామ్ సాయి, భాస్కర్, నేరెళ్ల చంద్రయ్య, బండారి నగేష్,ఎర్రబెల్లి రాజేష్, మహిళా నాయకురాళ్లు పుష్ప, శారద,రాజేశ్వరి, సునీత మరియు కార్యకర్తలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

### టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో

## కల్తీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం

### - జిల్లాలో 45 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న అధికారులు

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు కాగజ్ నగర్ లోని వివిధ ట్రాన్స్పోర్ట్ వాహనాల ద్వారా



జిల్లాలోని వివిధ మండలాల్లో నకిలీ పత్తి విత్తనాలు సరఫరా అవుతున్నాయి అన్న పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు కాగాజ్నాగర్‌లో 45 కిలోల ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగింది. టాస్క్ ఫోర్స్ సిఐ రాణ ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం కాగజ్ నాగర్ లో వివిధ ట్రాన్స్పోర్ట్ దుకాణాలు ద్వారా నకిలీ బీటీ 3 పత్తి విత్తనాలు వివిధ జిల్లాల నుండి కాగజ్ నగర్ మీదుగా సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాయి అన్న నమ్మదగిన సమాచారం మేరకు కాగజ్ నగర్ లోని నవతా ట్రాన్స్పోర్ట్ లో కోకిడి. చంద్ర శేకర్ కుశ్నపల్లి గ్రామము బెజ్జూర్ మండలం చెందిన ఇతని పెరు మీద విజయవాడ నుండి 45 కేజీల నకిలీ బీటీ పత్తి విత్తనాలను ఒక గన్ని సంచి లో ఉన్నవాటిని స్వాధీనం చేసుకొని టాస్క్ ఫోర్స్ పోలీసులు కాగాజ్నగర పోలీస్ స్టేషన్లో అప్పగించి కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ తెలిపారు. వారి వద్ద నుండి 45 కిలోల నకిలీ పత్తి విత్తనాలు వాటి విలువ దాదాపుగా ఒక లక్షల యాభై ఎడు వేల రూపాయలు ఐదు వందలు ఉంటుందని వాటిని సీజ్ చేసి కాగాజ్నాగార్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ రాణ ప్రతాప్ తెలిపారు. అమాయక రైతులను మోసం చేసే వారిని, జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం అని సీఐ హెచ్చరించారు. ఈ టాస్క్ లో సిఐ.రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్ వీ. మధు, పీ. రమేష్ లు పాల్గొన్నారు.

## బాలశక్తి కార్యక్రమాన్ని
# పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**


**నిర్మల్ ఏప్రిల్ 9, సూర్య మేజర్ న్యూస్.**

బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బాలశక్తి కార్యక్రమం అమలు తీరుపై విద్య, వైద్య, సంక్షేమ శాఖల అధికారులతో ఆమె జూమ్ కాల్ మాధ్యమం ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలశక్తి కార్యక్రమాన్నీ పక్కాగా అమలు చేయాలనీ ఆదేశించారు. విద్యార్థులందరికీ దశలవారీగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ సమగ్ర ఆరోగ్య కార్డులను తయారు చేయాలని సూచించారు. వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య స్థితిగతుల వివరాలు, అవసరమైన ప్రత్యేక పోషక ఆహారం, మందులను వారి పోషకులకు అందజేయాలని ఆదేశించారు. విద్య, వైద్యం, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా క్విజ్ పోటీలను నిర్వహించాలన్నారు. వేసవి సెలవులలో విద్యార్థులకు జీవితంలో ఉపయోగపడే పలు కోర్సులను నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని, ప్రత్యేక వేసవి శిబిరాలను నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, విద్యశాఖ అధికారులు సలోమి కరుణ, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.



## కాగజ్ నగర్లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు పట్ల టీవీవీపి కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

కాగజ్నగర్ , సూర్య మేజర్ న్యూస్




హైదరాబాద్‌లి: నగరంలోని టి.వి.వి.పి కార్యాలయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా కాగజ్ నగర్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వద్ద కొత్తగా ట్రామా కేర్ సెంటర్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో తాను ఈ అంశం ప్రస్తావించానని తెలిపారు.అలాగే సిర్పూర్ నియోజకవర్గంలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

## పోడుభూమి రైతుల జోలికెళ్తే ఊరుకోం - ఆర్ ఎస్ పి

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 9, సూర్య మేజర్ న్యూస్**

మండలం కర్జవెల్లి గ్రామ రైతులతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమావేశమయ్యారు. ఫారెస్ట్ అధికారులు పోడు భూములను దున్నుకోవడానికి అడ్డగిస్తున్నారని రైతులు తెలిపారు. కేసిఆర్ హయాంలో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పోడు పట్ట భూములను సైతం ఆదివాసులను వ్యవసాయం చేసుకోకుండా అడ్డు పడుతున్నారని తెలిపారు. రెట్కతులు భయ పడవద్దని, ఇలాంటి సమస్య సిర్పూర్ నియోజకవర్గం వ్యాప్తంగా రెట్కతులు ఎదుర్కొంటున్నారని, నందిగూడ, పాపన్పేట్ లాంటి గ్రామాలలో ఈ సమస్యకు పరిష్కారం చూపమని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఫారెస్ట్ అధికారులు రైతులను వారి ప్రధాన జీవనాధారమైన వ్యవసాయం చేసుకోకుండా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని, అన్యాయం జరిగినట్లయితే తర్వాత జరిగే పర్యావసనాలకు బాధ్యులం కాదని ఆర్ఎస్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోమాసే లంహంచు, నాయకులు కాశీపక రాజు, రామాటేంకి నవీన్, రౌతు శేఖర్, శ్రీనివాస్, బాబాజీ, గణపతి, శివరాం మహిళా నాయకులు తాండ్ర వరలక్ష్మి, కార్యకర్తలు, రెట్కతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోషన్ పఖ్వాడా (పోషణ పక్షం) పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఏప్రిల్ 9, సూర్య మేజర్ న్యూస్.**

చిన్నారులు, గర్భిణిలలో రక్త హీనత ను నియంత్రించేందుకు పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి పోషన్ పఖ్వాడా (పోషణ పక్షం) కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా




కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 8 నుంచి 22 వరకు జిల్లాలో పోషన్ పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహార లోపంపై విస్తృత అవగాహనా కలిగేలా ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి, ఏసిడిపిఓ నాగలక్ష్మి, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఎం.సి.ఎచ్ వైద్యులు సరోజ, జిల్లా సమన్వయకర్త నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేరుగా ఫిర్యాదు చేయలేనివారు, సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు వాట్సప్ మెసేజ్ రూపంలో ఫిర్యాదు చేయవచ్చు- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 9, సూర్య మేజర్ న్యూస్**

సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ ఫోన్ వినియోగం యువత చేతుల్లోకి అందుబాటులోకి రావడం వల్ల, జిల్లా అధికారులను సులువుగా సంప్రదించాలని వినుత్త ఆలోచనతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజలకు మరింత చేరువ కావాలని ఉద్దేశంతో మెసేజ్ యువర్ ఎస్పి పేరుతో నూతన కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ వాట్సాప్ ద్వారా జిల్లా పోలీసు వాట్సప్ నంబర్ 8712659973 కు సంప్రదించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన సంఘవిద్రోహ కార్యకలాపాలు నిర్వహించిన సమాచారం మీకు అందించాలనిపిస్తే ఈ నెంబర్ కి వాట్సాప్ ద్వారా మెసేజ్ చేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. వేగవంతమైన పరిష్కారాల కోసం ఈ వాట్సాప్ సేవలు తన పర్యవేక్షణలోనే ఉంటుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## రాంజీ గోండు ఆశయ సాధనకు కృషి చేయాలి

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్**

స్వాత్రంత్ర సమరయోధుడు, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల కోసం విరోచి తంగా పోరాడిన ఆదివాసీ తొలి ఉద్యమ వీరుడు మర్సుకొల రాంజీగొండ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పేందర్ శ్రీనివాస్ అన్నారు165వ వర్ధంతిని బుధవారం మండల కేంద్రంలో పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పెందూర్ శ్యాంరావు సేవా సమితి వ్యవస్థాపకులు పెందుర్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసి హక్కులకై పోరాడిన రాంజీ గోండు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.సకారం, ఆత్రం భీంరావు, కుడ్మేత భీంరావు,అడ శ్రీనివాస్,మెస్రం వసంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటాం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమాన్ల జగదీష్



**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**

అధికారంలో లేకున్న తిర్యాణి మండల ప్రజలకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమండ్ల జగదీష్ అన్నారు. గతంలో అనారోగ్యంతో బాధపడుతున్న గంభీరావుపేట గ్రామానికి చెందిన మల్లేష్ను పరామర్శించి ఆయనకు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు మండల ప్రజలకు తమ ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అత్రం చంద్రశేఖర్ ,పార్టీ నాయకులు ముత్యం రాజయ్య, గాడి పెల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు బిగించాలి

**బేల, ఏప్రిల్ 9, సూర్య మేజర్ న్యూస్ :**

వాహనాదారులు తమ వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్లు బిగించాలని లేనియెడల వాహనాలు సీజ్ చేస్తామని ఎస్ ఐ దివ్య భారతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ దివ్య భారతి మాట్లాడుతూ వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ల ను ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన పేపర్లతో పాటు తప్పనిసరిగా నంబర్ ప్లేట్లను బిగించాలని అన్నారు.ఏ ఎస్ఐ జీవన్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నమే బిజెపిది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ క్రమంలో భాగంగా తిర్యానీ మండలంలో మండల అధ్యక్షులు చిత్తారిసాగర్ కోఆర్డినేటర్ దుర్గం రవీందర్ వారి ఆధ్వర్యంలో మండలంలోని మొర్రిగూడ, ఏదులపాడు, కన్నెపల్లి, గోయిగాం, తలండి, నాయకపుగూడ, గడలపల్లి, గంభీరావుపేట్, గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, యాత్ర కార్యక్రమాన్ని గ్రామాలలో తిరుగుతూ ఘనంగా నిర్వహించారు పార్టీ అధ్యక్షులు చిత్తారి సాగర్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసం బిజెపి మత విధ్వంసాలను రెచ్చగొడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెరుమళ్ళ వెంకటేష్ గౌడ్, బొల్లం శంకర్, బుద్దే విజయ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడగల అమర్, బుద్దె చిన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి
### - బెల్లంపల్లిలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తా రోకో

**బెల్లంపల్లి, ఏప్రిల్ 09, సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు, కార్యకర్తలు బుధవారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సంఘర్బంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట స్వామి, టౌన్ సెక్రెటరీ ఆడెపు రాజమౌళి లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పై రూ,,50లు, పెట్రోలుపై రూ,,2, డీజిల్ రూ,, 2 పెంచి ప్రజలను కేంద్ర ప్రభుత్వం దోసుకుంటుందన్నారు. దేశంలోని మోడీ ప్రభుత్వం పెట్టుబడి దారులకు, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకొస్తున్నారని విమర్శించారు. పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలను పెంచుతూ వేల కోట్లు రూపాయలను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.లేని యెడల సీపీఐ ఆద్వర్యంలో సమరశీల సంఘటిత పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ అనుబంధ సంఘాల నాయకులు బొల్లంపూర్ణిమ, గుండా సరోజన, గుండా చంద్ర మాణిక్యం, కొంకుల రాజేష్, రత్నం రాజం తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీటి నీటి కోసం రైతుల ధర్నా

**కడెం,ఏప్రిల్ 9, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ చౌరస్తా వద్ద సదర్మాట్ ఆయకట్టు రైతులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కడెం మండలంలోని లింగాపూర్, మాసాయిపేట్, ఎలగడప, నచ్చన్ ఎల్లాపూర్, సారంగాపూర్, మల్లన్నపేట్, పాత మద్దిపడగ గ్రామాల రైతుల పంటలు చివరి దశకు వచ్చాయని సదర్మాట్ కాలువకు సాగునీటి విడుదల నిలిపివేయవద్దని పంటలు ఎండిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సదర్మాట్ కాలువకు నీరు తక్కువగా వస్తున్నాయని నేటితో నీటి విడుదల నిలిపివేస్తారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి ఎమ్మార్వో ప్రభాకర్ ఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడిన ఫలితం లేకపోగా ఎస్సై ఫోన్ నుండి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఫోన్ చేసి రైతులతో మాట్లాడించగా ఈనెల చివరి వరకు సాగునీటిని విడుదల చేస్తామని అవసరముంటే మరో రెండు తడులకు అదనంగా నీటి విడుదలకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ మేరకు రైతులు ధర్నా విరమించారు.

